ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phones: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6: ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	249 సెం. మీ వరకు	సెం. మీ	1.40
కంట్రాక్టు	250 సెం. మీ.	12 వెంటక	3.20
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు			5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు		సెం. మీ.	4.40
ప్యానల్స్, క్యాజువల్			23.00
కంట్రాక్టు 120 ప్యానల్స్		12 వెంటక	27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక వెంటక	5-40	4-00	6-60
మూడు వెంటకలకు	15-20	12-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	26-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	78-20

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
86, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-3 (ఆం.ప్ర.)

113327

సంపుటి : 15 సంచిక 99 • సికిందరాబాద్ 9—1—1975 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

ప్రభుత్వ వ్యతిరేక ప్రచారానికి స్వాతంత్ర్య యోధుల సభా వేదిక వినియోగం

ముఖ్యమంత్రి వెంగళరావు విమర్శ

మేతరాజ్‌పల్లి అడివిలో ముగ్గురు తీవ్రవాదుల మృతి

కత్తులతో దాడి చేసిన దళంతో పోలీసుల యుద్ధం

(ఆంధ్రభూమి వార్తావిధి)

హైదరాబాద్, జనవరి 8

కరీంనగర్ జిల్లా మేతరాజుపల్లి అడవిలో నిన్న పోలీసులతో జరిగిన సంఘటనలో ముగ్గురు తీవ్రవాదులు మరణించారు.

గత నెల 27వ తేదీన కరీంనగర్ గ్రామంలో జి. అప్పిరెడ్డి హత్య చేసి పరారయిన తీవ్రవాదుల గెరిల్లా దళం కోసం పోలీసులు ఈ అడవిని గాలిస్తూ ఉండగా తీవ్రవాదులు ఈ పోలీసులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడాడు. పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు తీవ్రవాదులు మరణించారు. దళంలోని ఇతర సభ్యులు తప్పించుకొని పారిపోయారు.

ఈ తీవ్రవాద బృందానికి చెందిన మూడు తుపాకులు, కొంత మందుగుండుసామగ్రి, కొంత పారిపాహిత్యం, ఒక బ్రాన్సిస్టర్ రేడియో ఆ స్థలంలో లభించాయని ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది. గాయపడిన కానిస్టేబుల్‌ను వైద్య చికిత్సకై ఆసుపత్రిలో చేర్చారు. మరణించిన తీవ్రవాదులను గుర్తుపట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

నాగార్జునసాగర్, జనవరి 8 (పి టి ఐ)

పాలకొలులో జరుగుతున్న స్వాతంత్ర్య సమర యోధుల మహాసభ వేదిక నుండి ఆయప్రకాశ్ అనుకూల భావాలు వ్యక్తం కావడం పోలీసు ప్రభుత్వ స్థాపన వినాదాలు జయధ్వానాలు పట్టుకున్న కాంగ్రెస్ శిబిరంలో దిగ్భ్రమ కలుగజేసింది.

రాష్ట్రంలో బీహార్ తరహా ఉద్యమం తలెత్తకుండా ఆనవర్ తర్కాలు తీసుకోవడానికి ఇక్కడ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల శిబిరం జరుగుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, మాజీ ముఖ్యమంత్రులు శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, పి. వి. నరసింహారావు ఇరువురూ పాలకొలులోనే ఉన్నారు.

పాలకొల్లు మహాసభ పరిణామాలను వ్యాకులచిత్తులై పరిశీలిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బాలాకాలం కాంగ్రెస్‌సుపారిలోనూ పక్షత్వ-లోన ఉన్నతి పదవులనలంకరించిన శ్రీ తిమ్మారెడ్డి ఆయప్రకాశ్ ఉద్యమం ఊసు లేవడమే కాక పోలీ ప్రభుత్వంపంటి మాటలన్నందుకు ఆయనపై తీవ్రతర్కం తీసుకోవాలని కోరుతున్నారు.

ఒకప్పుడు అధికార పదవులలో అందం ఇప్పుడు పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ద్యమిస్తున్న ప్రజల్లో తప్పిపోతున్న సమాధాన్ని కేంద్రం గమనించాలని శ్రీ కొత్తరగురుమయ్య అన్నారు.

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. వెంకటనారాయణ తిమ్మారెడ్డిపై గట్టి తర్కం తీసుకోవాలని కోరారు.

తర్కం గురించి విలేకరులకు తెలియజేసిన శ్రీ పి. వి. రాజా రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నమాటల్ని తెలుపలేదు

పాలకొల్లు మహాసభ ప్రకటన ప్రతిలలో మూడవదానికి ముందే శ్రీ తిరుపతి రామ్ మాట్లాడుతూ పదవుల నుండి దిగిపోగానే పార్టీపై దుమ్మెత్తిపోసే దోరణులను నిరుత్సాహ పరచాలన్నారు

మిగతా మృతి అనంతర పరిస్థితిని గురించి కాంగ్రెస్ పార్టీ నాయకుల సాగర్ శిబిరంలో సమాలోచనలు జరిపారు. జగ నాయకులు పాలకొలుకు వెళ్ళిపోయారు

పక్షాస్వామిక వ్యతిరేకాందోళనలో మేధావులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాలొనడం, పార్టీల వ్యవస్థ ప్రాముఖ్యతకి సంస్థలను బలహీనపరచే ఉద్యమాలు సాగడం పట్ల పార్టీ నాయకులు తమ ఆందోళన వ్యక్తం చేశారు

శ్రీయుతులు ఇ. భాటం శ్రీరామమూర్తి, పగడ కోటయ్య, పి. నరసారెడ్డి, కొండా పార్వతీదేవి పి. వి. ఎల్ నారాయణ, కంకరదయాన్‌సింగ్ పక్షతులు సర్చలో పాల్గొన్నారు

ఆదిలాబాద్‌లో దోపిడీలు చేసిన మహారాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

(ఆంధ్రభూమి వార్తావిధి)

హైదరాబాద్, జనవరి 8

సరిహద్దు అవతల మహారాష్ట్రలో బాందా నుండి వచ్చిన దోపిడిదొంగల ముఠాను ఆదిలాబాద్‌లో పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి దోపిడీ చేసిన సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

ఈ ముఠాలో మొత్తం పద్దెనిమిదిమంది ఉన్నారు దాదాపు 12500 రూపాయల దోపిడీ సొమ్మును వారివద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు

ఈ దోపిడీ దొంగలముఠా గత నెల తొలి నుండి నవంబర్ వరకు ఐదు నెలల కాలంలో ఆదిలాబాద్ జిల్లా ఆక్కిన్ మాన్దా, గొల్లగూడా గ్రామాలలో దోపిడీలు పాల్గొనింది.

ఈ ముఠావారు కత్తులు తుపాకులతోనచ్చి దాడి చేసారని టార్చిలు కూడా ఉపయోగిస్తారని, చుట్టు పక్కల ఇళ్ళవారిని దగ్గరకు రాకుండా భయదానికై రాళ్ళు విసరుతారని పోలీసు రిపోర్టులో తెలియజేసారు.

వడీవ్యాపారి నుండి 57 లక్షల రూపాయల నగల స్వాధీనం

బొంబాయిలో ఆదాయపు పన్ను శాఖ అధికారుల దాడులు

బొంబాయి, జనవరి 8 (పి టి ఐ)

బొంబాయిలోని ఒక వడీ వ్యాపారి ఇందుపెన దాడి జరిపి 57 లక్షల రూపాయల విలువగల ఆభరణాలను ఆదాయపు పన్నుశాఖ అధికారులు నిన్న వశపరచుకున్నారు.

దబ్బు లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా వారు వశపరచుకున్నారు.

వశాలు పొందిన ఆభరణాలు, 87 వేల రూపాయల నగదూ మరో దాడిలో వశపరచుకున్నారు.

బీహార్‌లో ఈదర గాడ్పుల వల్ల 184 మంది మృతి

పాట్నా, జనవరి 8

బీహార్‌లో వెంటనే అలముకుంటున్న ఈదురుగాడ్పులవల్ల మరణించిన వారి సంఖ్య 184కు పెరిగింది మొకామా ఘాట్‌లో పాట్నా జిల్లాలో 16మంది పూర్ణియాలో ఐదు గురు తమవోయినట్లు సమాచారం అందింది

ఈదురుగాలివల్ల చనిపోయినవారిసంఖ్య వివరాలు ఇవిగా ఉన్నాయి: నవాడా 84 హజారీబాగ్ 48 మోకామాఘాట్ 48 జాతిహార్ 17 సమస్తిపూర్ 16 దేవగఢ్ 16 మాంగీర్ 11 పూర్ణియా 8 సాహెబ్‌గంజ్ 8 పాట్నాలో పిడుగులో పడిపోయి 500 కాంబళను పంపారు తలకొంచుకోవడానికి రోజుకు 60 మణుగుల వంట చెరకును పిడుగులో నివశించే వారికి ఇస్తున్నారు.

బంగ్లాదేశ్‌లో సభలు, సమ్మెలపై నిషేధం

ధాకా, జనవరి 8 (యు.పి.ఐ)

అత్యవసర పరిస్థితి ప్రకటించడం వల్ల అధికారాలతో బంగ్లాదేశ్ ప్రభుత్వం సమ్మెలు, బహిరంగ సభలు, ఊరేగింపులపై నిషేధం విధించింది

దుండగులను చంపిన మహిళల అరెస్టు

బొంబాయి, జనవరి 8 (పి. టి. ఐ)

ఇద్దరు దుండగులను హత్యచేసిన నేరంపై నలుగురు మహిళలతోసహా ఏడుగురు కుటుంబ సభ్యులను బొంబాయి పశ్చిమ శివార్లలోని థానేలో అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు

సోమవారం అర్ధరాత్రి తమ ఇళ్ళ మీద దుండగులు దాడి చేయబోయారని వారిపై నేరారోపణ దుండగులు ఇంట్లో ప్రవేశించగానే ఒక మహిళపై ఇళ్ళలో శారీరకంగా దాడి చేసారని మరొక మహిళ దుండగులపై ఉన్న ఒక కత్తి విసురుతూ తమ వారికి పొడిచినదని వారితో భావించినదని, ఒక దుండగుడు అక్కడికక్కడే మరణించగా మరో దుండగుడు అనుచరులతో మరణించాడని పోలీసులు చెప్పారు

ఈ ఉద్యమకారులు వచ్చి బయట నిలబడిన 24మంది లోపలగలవారిని ఇళ్ళ నుండి బయటకు రావలసిందిగా పిలిచారు పోలీసులు ఆ తరువాత వారందరినీ అరెస్టు చేసారు.

ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమర యోధుల మహాసభలో తీవ్ర గందరగోళం

జె. పి. ఉద్యమం, పోటీ ప్రభుత్వ ప్రసక్తి తెచ్చినందుకు తిమ్మారెడ్డిపై ప్రతినిధుల విమర్శ

పాలకొలు, జనవరి 8 (పి టి ఐ)

(ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్యయోధుల సంఘ ద్వితీయ మహాసభలలో నేటి ఉదయం కొందరు ప్రతినిధులు జయప్రకాశ్ నారాయణ స్వాతంత్ర్య కోసం ఆందోళన జరుపడం ఒక ప్రత్యేకాస్తిత్వం గల శ్రీ పి. వి. తిమ్మారెడ్డి గట్టిగా విమర్శించడంతో గందరగోళం కలిగింది.

శ్రీ తిమ్మారెడ్డి స్వాతంత్ర్యయోధుల మహాసభలలో జయప్రకాశ్ ఉద్యమం, పోటీ ప్రభుత్వ స్థాపనవంటి వివాదాంశాలను తీసుకురావడం స్వాతంత్ర్యయోధులందరికీ తీవ్ర అభ్యంతరకరమైన విషయమని శ్రీ వెంకటి రాజ్యాన్ని అన్నారు

కొందరు ప్రతినిధులు తూర్పుమువి గట్టిగా అరవడం, మరికొందరు స్థిమితపరచడానికి ప్రయత్నించడం వలన సభ గందరగోళం అయింది. సభ్యుల బాధోపదేశాలు రణగొణ ధ్వనులతో ఏదీ వినరాకుండా కొంతసేపు సభ నిలిచి పోయింది

శ్రీ తిమ్మారెడ్డి (తుదకు ఇలా అని విజ్ఞప్తిచేసినా తిర్మాలు వినకపోయారు. కాబట్టి మళ్ళీ తర్కానికి అవకాశం లేదన్నారు. ప్రతినిధులు అందుకు అంగీకరించి తీర్మానాలు సవరణలు ప్రతిపాదించడానికి అనుమతించాలని పట్టుబట్టడంతో సోదాలద్వారా విరామం గెకొనవలసిన శ్రీ తిమ్మారెడ్డి అన్నారు వారందుకు అంగీకరించలేదు.

బోజన విరామానికి ముందు ముగ్గురు ప్రతినిధులు తీర్మానాలపై మాట్లాడారు కాని అందరిలో వారిమాటలు ఏ వ్యక్తీ వినిపించుకోలేదు

ఉద్యమ కాలంలో జాతీయ కాంగ్రెస్‌లోలేనివారు కొందరు మహాసభలోకి ప్రవేశించి అల్లర్లకు పూనుకున్నారని శ్రీ తిమ్మారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

తమవద్ద జాతీయ శాసనాలు శేషించడంవల్ల స్వాతంత్ర్యయోధులను అప్పాయింటే కార్యక్రమాలకు సంబంధించి వారి సలహాలు తీసుకోవడం జరిగిందని రాష్ట్రపతి అన్నారు

జాతీయతత స్వాతంత్ర్యోద్యమ శతాబ్ది పతిక అని సమావేశం జ్ఞాపకముంచుకోగలదని రాష్ట్రపతి వక్తదీన్ అలీఅహ్మద్ పేర్కొన్నారు.

శతాబ్ది జరిపిన తర్వాత భారతీయులకు ఆరాధ్యమైనదని మానవుని స్వాతంత్ర్య పిపాసకు అయనచిహ్నమని ముందుతరాల వారికి అయన జీవితం ఆదర్శనీయమని రాష్ట్రపతి తెలిపారు

ఢిల్లీ చీఫ్‌కమిషనర్ కౌన్సిలర్ రాధార్ రమణ తమ ప్రసంగంలో బి టి వి పాలనా కాలంలోని చరిత్రకారులు శతాబ్ది నుండి జాతీయ వీరుల విజయాలకు ప్రాధాన్యమిచ్చి జయలేదని ఇప్పుడు చరిత్రను తిరిగి జయవలసిన అవసరం ఏర్పడిందని తెలిపారు. శతాబ్ది లక్ష్యాలు కూడా. ఏవిధంగా భారత స్వాతంత్ర్య పోరాటానికి పోరాటాలయినాయో వివరించుతూ ఒక గంథాన్ని తుకమిటి ప్రచురింపదలచామని రాధారమణ తెలిపారు

జాతీయ ప్రభుత్వానికి పునాదులు వేసిన అయన రాజకీయలక్ష్యాలు అదర్శాలు మూడు శతాబ్దాల తర్వాత నేడు కూడా అనుసరణీయాలని. కాంగ్రెస్ సమానం, అన్ని మతాలు కులాలవారికి సమాన అవకాశాలు అందరికీ పరిపూర్ణమైన స్వాతంత్ర్యమని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్రులను యాచకులుగా ఉపేక్షించి వారికి జాతీయ ప్రభుత్వ కూలనను ఇవ్వని ఆయన మహారాష్ట్రులు అదర్శాలు మూడు శతాబ్దాల తర్వాత నేడు కూడా అనుసరణీయాలని. కాంగ్రెస్ సమానం, అన్ని మతాలు కులాలవారికి సమాన అవకాశాలు అందరికీ పరిపూర్ణమైన స్వాతంత్ర్యమని ఆయన పేర్కొన్నారు. ఆయన పేర్కొన్నట్లు సమయ లో తూర్పు ప్రభావాన్ని గొప్పవని బాబారావు రాష్ట్రపతి అన్నారు

మహారాష్ట్రులను యాచకులుగా ఉపేక్షించి వారికి జాతీయ ప్రభుత్వ కూలనను ఇవ్వని ఆయన మహారాష్ట్రులు అదర్శాలు మూడు శతాబ్దాల తర్వాత నేడు కూడా అనుసరణీయాలని. కాంగ్రెస్ సమానం, అన్ని మతాలు కులాలవారికి సమాన అవకాశాలు అందరికీ పరిపూర్ణమైన స్వాతంత్ర్యమని ఆయన పేర్కొన్నట్లు సమయ లో తూర్పు ప్రభావాన్ని గొప్పవని బాబారావు రాష్ట్రపతి అన్నారు

జాతీయతత స్వాతంత్ర్యోద్యమ శతాబ్ది పతిక అని సమావేశం జ్ఞాపకముంచుకోగలదని రాష్ట్రపతి వక్తదీన్ అలీఅహ్మద్ పేర్కొన్నారు.

శతాబ్ది జరిపిన తర్వాత భారతీయులకు ఆరాధ్యమైనదని మానవుని స్వాతంత్ర్య పిపాసకు అయనచిహ్నమని ముందుతరాల వారికి అయన జీవితం ఆదర్శనీయమని రాష్ట్రపతి తెలిపారు

ఢిల్లీ చీఫ్‌కమిషనర్ కౌన్సిలర్ రాధార్ రమణ తమ ప్రసంగంలో బి టి వి పాలనా కాలంలోని చరిత్రకారులు శతాబ్ది నుండి జాతీయ వీరుల విజయాలకు ప్రాధాన్యమిచ్చి జయలేదని ఇప్పుడు చరిత్రను తిరిగి జయవలసిన అవసరం ఏర్పడిందని తెలిపారు. శతాబ్ది లక్ష్యాలు కూడా. ఏవిధంగా భారత స్వాతంత్ర్య పోరాటానికి పోరాటాలయినాయో వివరించుతూ ఒక గంథాన్ని తుకమిటి ప్రచురింపదలచామని రాధారమణ తెలిపారు

నేపాల్‌లో ఇండియా సహాయంతో నిర్మించిన డామ్ కూలిన సంఘటన

బాట్మాండూ, జనవరి 8 (పి టి ఐ)

భారీవర్షాలవల్ల అకస్మాత్తుగా ఉధృతమైన నదీ ప్రవాహాలు ఇండియా సహాయంతో నిర్మించిన డామ్ కూలిపోయినదని నేపాల్ జాతీయ రేడియో పేర్కొన్నది.

ఎంతగా ప్రయత్నించినప్పటికీ డామ్ కట్టడం కూలిపోయి మనిషి లభించలేదు నాలుగు సంవత్సరాలు కొనసాగిన తరువాత పోయాయని ఇంజనీర్లు ఎక్స్‌పర్ట్ జనరల్ తెల్పారు. 1971లో భారతదేశం సహాయంతో ఈ డామ్ నిర్మించారు

మే 4న ఎన్నికలు జరిగే అవకాశం

బెంగాల్ కాంగ్రెస్ కమిటీ అంచనా

కలకత్తా, జనవరి 8 (పి.టి.ఐ.)

కర్ఫ్యూ విధించిన 27వ తేదీన జరిగిన కీలక తేదీన జరిగిన అల్లర్లతో ఎన్నికలు ఆరవ పర్యాయ పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ భావిస్తున్నట్టుగా అక్టోబర్ 31న అనుకున్నట్టుగా మే 4న ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదని అభిప్రాయపడింది.

కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించిన మీదట కమిటి సభ్యుల పేరు ప్రకటిస్తారు కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది

సమస్తిపూర్ బాంబు పేలుడు పై దర్యాప్తు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం తమకు అప్పగించినట్టు అధికారి వర్గాలు తెలిపారు.

ఆంధ్ర ప్రాంతంలో గ్రామోద్యోగుల సమ్మె

హైదరాబాద్, జనవరి 8 (పి టి ఐ)

గ్రామోద్యోగులు సమ్మె ప్రారంభించి నట్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వార్తలు అందుతున్నవి గ్రామోద్యోగులు తమ వద్ద వున్న ప్రభుత్వ రికార్డులను తహసీల్దార్లకు అప్పగించి పని మానివేస్తున్నారు.

కోర్కెల పొరవళ్ళ దివరి గడియలో జరిగిన యత్నాలకూడా విఫలం కావడంతో గ్రామోద్యోగులు ప్రత్యక్ష చర్యకు పూనుకున్నారు

తమ శాఖలకు గ్రామోద్యోగులకు ఇస్తున్న వేతనాలతో సమానంగా వేతనాలు ఇవ్వాలనీ, అభివృద్ధిపన్ను వసూలు జెర్రిసేజి సెస్సు వసూలువంటి అదనపు పని అప్పగించినప్పుడు అదనంగా వేతనం ఇవ్వాలనీ పలే కాంధ్రోద్యమంలో తమ్మె చేసిన కాలానికి వేతనం ఇవ్వాలనీ గ్రామోద్యోగులు కోరుతున్నారు

రాష్ట్రంలోని మూడు ప్రాంతాల గ్రామోద్యోగుల సంఘాల పతినిధులు ఇటీవల ఛెన్నారెడ్డి మంత్రితోనూ ముఖ్య మంత్రితోనూ జరిపిన చర్చలు విఫలమైనవి.

ప్రభుత్వం అస్పష్టమైన వాగ్దానాలు చేసిందని అంతకు మించి ఏమీ చేయలేదని సంయుక్త కార్యాచరణ సమితి ఒక ప్రకటనలో ఆరోపించింది

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకాలోని 92 గ్రామాలకు చెందిన 627 మంది గ్రామోద్యోగులు తమ వద్దగల ప్రభుత్వ రికార్డులను నిన్న తహసీల్దారుకు అప్పగించినట్టు సమాచారం అందింది

కర్నూలు తాలూకాలోని 66 గ్రామాల గ్రామాధికారులు నిన్న ఊరేగింపుగా తహసీల్దారువద్దకు వెళ్ళి తమవద్ద ఉన్న రికార్డులను అప్పగించడంగా అయన స్వీకరించ లేదని తెలిసింది

వెలూరు జిల్లాలో ఆరు వందల మంది గ్రామాధికారులు సమ్మె చేస్తున్నారు తహసీల్దార్లు స్వీకరించనందున రికార్డులను తమ కుటుంబ ఆఫీసులో దాచాలు చేసారు.

స్వల్పకాలంపాటు నగరంలో ఆగిన జటికి గవర్నర్ స్వాగతం

హైదరాబాద్, జనవరి 8 (పిటిఐ)

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి మదాస్ నుండి ఢిల్లీ వెడుతూ వేటి ఉదయం స్వల్ప కాలంపాటు ఇక్కడి విమానాశ్రయంలో ఆగారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఇందూభాయి దేశాయి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ భగవాన్‌దాస్ ఉపరాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

శ్రీ జత్తి గవర్నరితో కలిసి తేనీరు సేవించారు ఆ తర్వాత ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

అమెరికన్ ధాన్యాల దిగుమతిపై స్థూలంగా అంగీకారం

కిసింజర్‌తో కౌల్ చర్చల ఫలితంగా త్వరలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 8 పి టి ఐ

అమెరికా నుండి అధిక ధాన్యాల దిగుమతి విషయంపై అధికారుల స్థాయిలో చర్చలు జరిగిన సందర్భంలో ఉత్పన్నమైన విభేదాలు నిన్న సూత్రప్రాయంగా పరిష్కారమైనాయి

అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్‌తో భారత రాయబారి కౌల్ 45 నిముషాలు సేపు సమావేశమై చర్చలు జరిపిన సందర్భంలో సూత్రప్రాయంగా అంగీకారం తుదిరింది

భారత, అమెరికా ప్రభుత్వాలు ఇక వివరాలపై నిర్ణయాలు రావలసి ఉన్నది. త్వరలోనే ఈ కార్యక్రమం పూర్తి అయి ఒప్పందంపై సంతకాలు జరగవచ్చని భావిస్తున్నారు మూడులక్షలమంది రీలక్షల ఇన్నుల మధ్య గోధుమ సరఫరాకు ఒప్పందం కుదరవచ్చు

ఈ విధంగా సరఫరా చేసుకొనే ధాన్యం

(మిగతా 2వ పేజీలో)

మిశ్రా స్మారక చిహ్నం ఏర్పాటుకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 8 (పి టి ఐ)

సమస్తిపూర్ బాంబు పేలుడు వల్ల మృతి చెందిన ఎల్. ఎన్. మిశ్రా స్మృత్యర్థం జాతీయ స్థాయిలోను, దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ స్మారక చిహ్నాలను ఏర్పాటు చేయాలని 41మంది పార్లమెంటు సభ్యులు విన్న వ్రాసారని విజ్ఞప్తి చేసారు

ప్రజాస్వామ్యం, అభివృద్ధి అనే ఆదర్శాలకు జాతీయతకు బలుబడి ఉన్నదనే దానికి చిహ్నంగా బాబు ఎల్ ఎన్ మిశ్రాగారి సమాధి ఏర్పరచవలసిన అవసరమని వ్రాసారు

హరియానా విధానసభ నుండి బి. ఎల్. డి. సభ్యుని బహిష్కరణ

చండీగఢ్, జనవరి 8 (పి టి ఐ)

భారతీయ లోక్‌దళ్ సభ్యుడు శ్రీ చాంద్‌రిశాలను హరియానా విధానసభ నుండి నేడు బహిష్కరించి అయన సానం ఖాళీ ఏర్పడినట్లు ప్రకటించారు. సభా హక్కుల కమిటీ ఆయనను దోషిగా నిర్ణయించి చేసిన సిఫారుసులపై అనుగుణంగా సభ్యత్వ తరం నిధాన సభ తీర్మానాన్ని ఆమోదించినది

శ్రీ లాల్ నేడు విధానసభకు హాజరు కాలేదు

పతిపక్ష సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేసారు.

ఎం.బి.బి.ఎస్ ఎంట్రెన్స్ పరీక్ష తిరిగి నిర్వహణ

హైకోర్టు తీర్పు దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 8

ఎం. బి. బి. ఎస్. లో ప్రవేశాలకు లోగడ నిర్వహించిన పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసినా ఈ పరీక్షలను తిరిగి నిర్వహించాలని నిర్ణయించింది

హైకోర్టు తీర్పును పురస్కరించుకొని ప్రభుత్వం అర్హులయిన అందరు అభ్యర్థులకు పరీక్షలో పాల్గొనేటట్టుగా సమాన అవకాశం తిరిగి కల్పించడానికి రేపటి నుండి జరిగిన నిర్వహించిన పరీక్షను రద్దుచేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్టు ఈ అధికారి తెలిపారు

ఇందులో ఇప్పటికే ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఎవరూ నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు

ఈ పరీక్షలు ఫిబ్రవరి 23, 24 తేదీలలో కరీంనగర్, ఖమ్మంగూడెంలలో ఏర్పాటు చేసామని నిర్ణయం గ్రహించామని

ఈ పరీక్షలు ఫిబ్రవరి 23, 24 తేదీలలో కరీంనగర్, ఖమ్మంగూడెంలలో ఏర్పాటు చేసామని నిర్ణయం గ్రహించామని

సమస్తిపూర్ బాంబు పేలుడు:

మిశ్రా చికిత్స ఏర్పాట్లపై దర్యాప్తునకు కమిటి

పాట్నా, జనవరి 8 (పి టి ఐ)

సమస్తిపూర్ బాంబు పేలుడువల్ల మృతి చెందిన రైల్వే మంత్రి ఎల్. ఎన్. మిశ్రా చికిత్స ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై దర్యాప్తునకు ఉన్నతస్థాయి నిపుణుల కమిటిని ఏర్పాటుచేయాలని బీహార్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించిన మీదట కమిటి సభ్యుల పేరు ప్రకటిస్తారు బీహార్ మంత్రివర్గం నిన్న సమావేశమై నిర్ణయించింది

సమస్తిపూర్ బాంబు పేలుడు పై దర్యాప్తు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం తమకు అప్పగించినట్టు అధికారి వర్గాలు తెలిపారు.

సమస్తిపూర్ బాంబు పేలుడుపై నిన్న అన్ని పార్టీల సభ్యులూ తీవ్రంగా మండుతూ పాలక పక్షంపై విమర్శలు గుప్పించారు సమస్తిపూర్ రైల్వే అధికారులపై ఇంకా ఆదేరోజు సంభవించిన బాంబు పేలుడు కూడా దర్యాప్తు జరిపారు

అరిచేరు బాంబులలోనూ ఒకేరకమైన పదార్థాలు ఉపయోగించినట్లు అనుమానిస్తున్నారు రెండింటిలోనూ శక్తివంతమైన పేలుడు పదార్థాలు ఉన్నట్టు తెలుస్తున్నది

బీహార్ ప్రభుత్వంపై విమర్శ

ఎల్. ఎన్. మిశ్రాకు తగిన చికిత్స సకాలంలో పెద్ద పీఠం లభించి ఉండలేక పోయినందుకు బీహార్ మంత్రివర్గం రాజీనామా చేయాలని విధాన పరిషత్తులో నిన్న అన్ని పార్టీల సభ్యులూ కోరారు.

మందుగుండు పాలు గిడంగిన పేలుడు పదార్థాలు పూర్తిగిలేరు న్యూఢిల్లీ నుండి కలకత్తా నుండి అధికారులు వచ్చారు సమస్తిపూర్ రైల్వే అధికారులపై ఇంకా ఆదేరోజు సంభవించిన బాంబు పేలుడు కూడా దర్యాప్తు జరిపారు

అరిచేరు బాంబులలోనూ ఒకేరకమైన పదార్థాలు ఉపయోగించినట్లు అనుమానిస్తున్నారు రెండింటిలోనూ శక్తివంతమైన పేలుడు పదార్థాలు ఉన్నట్టు తెలుస్తున్నది

బీహార్ ప్రభుత్వంపై విమర్శ

ఎల్. ఎన్. మిశ్రాకు తగిన చికిత్స సకాలంలో పెద్ద పీఠం లభించి ఉండలేక పోయినందుకు బీహార్ మంత్రివర్గం రాజీనామా చేయాలని విధాన పరిషత్తులో నిన్న అన్ని పార్టీల సభ్యులూ కోరారు.

ప్రధాని ప్రకటనపై అద్వానీ విమర్శ

హైదరాబాద్, జనవరి 8 (పి. టి. ఐ)

శ్రీ అటల్‌బిహారీ వాజపాయి మృతి సందర్భంలో పార్లమెంట్ సంతాప సభలలో నిన్న జరిగిన ప్రధాని శ్రీమతి గాంధీ చేసిన ప్రసంగం, జాతీయవాదుల విద్వేష పూరితమైనదనీ, జాతీయతకు రక్షణగా నిలవాలనీ ఆమె సంగ్రహించిన శ్రీ అద్వానీ విమర్శించారు

శ్రీ అద్వానీ రేపు ఢిల్లీ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనగా ప్రధాని శ్రీమతి గాంధీ తీవ్రమైన ఆరోపణలతో అసంతృప్తి వ్యక్తపరచారు ఈ పరిణామాలు జాతీయతకు అద్వేయం విన్నట్లే పరిగణించి అని, లేనిన ఆరోపణలు నిరాధారాలని ఆధారాలతో నిరూపించి ఉపసంహరించుకోవాలని కోరారు.

ఆంధ్ర ప్రదేశ్ స్వాతంత్ర్య సమర యోధుల మహాసభలో తీవ్ర గందరగోళం

నేపాల్‌లో ఇండియా సహాయంతో నిర్మించిన డామ్ కూలిన సంఘటన

బాట్మాండూ, జనవరి 8 (పి టి ఐ)

భారీవర్షాలవల్ల అకస్మాత్తుగా ఉధృతమైన నదీ ప్రవాహాలు ఇండియా సహాయంతో నిర్మించిన డామ్ కూలిపోయినదని నేపాల్ జాతీయ రేడియో పేర్కొన్నది.

ఎంతగా ప్రయత్నించినప్పటికీ డామ్ కట్టడం కూలిపోయి మనిషి లభించలేదు నాలుగు సంవత్సరాలు కొనసాగిన తరువాత పోయాయని ఇంజనీర్లు ఎక్స్‌పర్ట్ జనరల్ తెల్పారు. 1971లో భారతదేశం సహాయంతో ఈ డామ్ నిర్మించారు

ఎం.బి.బి.ఎస్ ఎంట్రెన్స్ పరీక్ష తిరిగి నిర్వహణ

హైకోర్టు తీర్పు దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 8

ఎం. బి. బి. ఎస్. లో ప్రవేశాలకు లోగడ నిర్వహించిన పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసినా ఈ పరీక్షలను తిరిగి నిర్వహించాలని నిర్ణయించింది

హైకోర్టు తీర్పును పురస్కరించుకొని ప్రభుత్వం అర్హులయిన అందరు అభ్యర్థులకు పరీక్షలో పాల్గొనేటట్టుగా సమాన అవకాశం తిరిగి కల్పించడానికి రేపటి నుండి జరిగిన నిర్వహించిన పరీక్షను రద్దుచేసి తిరిగి పరీక్ష నిర్వహించాలని నిర్ణయించినట్టు ఈ అధికారి తెలిపారు

ఇందులో ఇప్పటికే ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఎవరూ నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు

ఈ పరీక్షలు ఫిబ్రవరి 23, 24 తేదీలలో కరీంనగర్, ఖమ్మంగూడెంలలో ఏర్పాటు

పంచాంగం

గురువారం - జనవరి 9

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర మార్గశిర కృష్ణ ద్వాదశి ఉదయం గం. 11-59 నిం॥ వరకు తదుపరి త్రయోదశి అ మా రా ధ ఉదయం గం. 7-22 నిం॥ వరకు. తర్వాత జ్యేష్ఠ నక్షత్రం మధ్యాహ్నం గం. 1-19 నిం॥ నుండి గం. 3-01 నిం॥ వరకు.

ఉదయము ఏకాత్ర ప్రయత్నములకు శుభము కాదు.

ప్రయాణములకు ఉద్యోగ ప్రయత్నములకు గృహ వసతియందు మార్పులకు స్పెక్యులేషన్ శుభప్రదములు నియమాలవు

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకు, గృహములు భూములు కొనుగోలు చేయుటకు శుభము.

వ్యాపారరంగము:- వెండి బంగారములు పోకులు. క్షౌర్యయత్నదరముగా నుండును. మూలికలు, మూలి గింజలు ధర తగ్గును. ప్రత్తి, జనవరార ధర హెచ్చును.

ఆంధ్రభూమి

గురువారం, జనవరి 9

అమెరికా గోధుమలు

అమెరికానుండి ఆహార ధాన్యాల సరఫరా మనం ఎంత త్వరగా కోరుకుంటున్నామో అంత ఆలస్యమౌతున్నది:- గోధుమలను విక్రయించడానికి అమెరికన్ ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నది:- కొనడానికి మనం తహతహలాడుతున్నాం:- బేరం దగ్గరమాత్రం అభిప్రాయబేధాలు రెండు పొడసూపాయి:- అమెరికా నుండి మనం కొనుగోలు చేసిన గోధుమల్ని తిరిగి మనం మరొకరికి విక్రయించబోమని, ఎగుమతిచేయబోమని అమెరికన్ ప్రభుత్వం హామీ కోరినది:- గోధుమల మూల్యాన్ని రూపాయల రూపంలో కాని, డాలర్ల రూపంలో కాని రాబట్టుకునే హక్కు తనకు ఉండాలన్నది:- మొత్తం వ్యవహారాన్ని కూలంకషంగా చర్చించి నిర్ణయాలకు రావడానికి అమెరికాలో మన రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ గారు, అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ మొన్న మంగళవారం రాత్రి వాషింగ్టన్‌లో సమావేశమైనారు:- చివరకు ఎలాగైతేనేమి అవరోధాలను తొలగించుకొని సూత్రప్రాయంగా నిర్ణయాలకు వచ్చారు:- తక్కిన వివరాలను ప్రభుత్వోద్యోగుల స్థాయిలో పరిశీలిస్తున్నారు:- ఎట్టకేలకు ఒప్పందం మాత్రం కుదిరినది:- మూడునుండి ఐదులక్షలటన్నుల వరకు గోధుమల్ని అమెరికా మనకు ఎగుమతిచేస్తుంది:- వాటి ఖరీదును డాలర్లలో తీసుకొనడానికి అంగీకరించినది:- ఇక ఎగుమతులు త్వరలోనే ప్రారంభమౌతాయట:- ఈ ఉదంతంపై న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్యాఖ్యానిస్తూ ఒకమాటఅన్నది:- "ఉభయ ప్రభుత్వాలబ్యూరో కసీ అధికారులవల్ల ఈ ప్రతిష్టంభన వచ్చినది:- అత్యున్నతమైన దౌత్యాధికారుల స్థాయిలోనే దీనికి పరిష్కారం సాధ్యం" అని వ్రాసినది:-

అందువలనే మంగళవారం నాడు డాక్టర్ కిసింజర్ శ్రీకౌల్ సమావేశమైనారు:- మొత్తంమీద ఒక రాజీకి వచ్చారు:- అమెరికా నుండి ఇండియాకు చేరిన ధాన్యాలను తిరిగి మరొక దేశానికి ఎగుమతిచేసే ప్రసక్తిలేనేలేదని శ్రీ కౌల్‌గారు హామీ ఇచ్చారు:- అమెరికన్ ప్రభుత్వం అలాంటి షరతు విధించడంలో అసందర్భం ఏదీ లేదు:- మన దేశం సంపత్తి అటుంచుదాం:- కొనుగోలు దార్లకు కనక అమెరికా ప్రభుత్వం అలాంటి స్వేచ్ఛను అనుమతిస్తే సంపన్న పాశ్చాత్యరాజ్యాలూ రష్యా చైనా దేశాలూ అమాంతం అమెరికన్ మార్కెట్ పెంచి అక్కడి మిగులు గోధుమలన్నిటిని కొని పారేస్తాయి అప్పుడు మనదేశం వంటి అర్థిక దేశాలగతి ఏమిటి? అందువల్ల అమెరికన్ షరతులలో ఆక్షేపణీయమైనది ఏదీ లేదు:- ఇంతకూ మనం అమెరికన్ ధాన్యాన్ని అన్ని కోట్ల డాలర్లు ఖర్చు పెట్టి ఎందుకు కొనుగోలు చేస్తున్నట్టు, తిండి కొరతతో బాధపడుతున్న ప్రజల అవసరాలు తీర్చడానికే కదా? ఆ మధ్య రష్యా నుండి మన ప్రభుత్వం 20 లక్షల టన్నుల గోధుమల్ని చేబదులుగా తీసుకు వచ్చినది:- అబదులు తీర్చడానికి తమ గోధుమల్ని వినియోగిస్తామేమోనని అమెరికన్ అనుమానం:- అందుకే షరతు పెట్టారు:- మొత్తం ఏమైతేనేం ఆ అంశంపై ఒప్పందం కుదరడం సంతోషం:-

గోధుమలఖరీదును డాలర్లలో కాక రూపాయలలో చెల్లించాలని అమెరికన్ ప్రభుత్వం అడగడంలో ఎంత మాత్రమూ సదుద్దేశ్యం కనపడదు:- ఇండియాలో అమెరికన్ ప్రభుత్వం పేరిట కోట్లకొలదీ రూపాయలు బ్యాంకులో జమ కట్టాలని అమెరికన్ ప్రభుత్వం ఎందుకు వాంఛిస్తున్నది:- ఆ డబ్బుతో ఇక్కడ గూఢచారి కార్యకలాపాలు మొదలైనవి సాగించడానికా? జాతీయ రాజకీయాలలో జోక్యం చేసుకొని మన ప్రభుత్వాన్ని ఇరుకులో పెటడానికా? లోగడ పి. ఎల్. 480 రూపాయలు ఏవిధంగా దుర్వినియోగం చేసినదో దాఖలాలు ఉన్నాయి:- అందువల్ల అలాంటి ఏర్పాటును మన ప్రభుత్వం ఏన్నటికీ సహించదు:- నిజానికి మన ప్రభుత్వానికి డాలర్లలో చెల్లించడమే ఎక్కువ కష్టం:- ఐనా సరే విదేశ పాలిత్య విస్తరణకు అవకాశం ఇవ్వకూడదనే నిశ్చయంతో డాలర్లలో ధర చెల్లించి గోధుమలు కొనుగోలు చేస్తున్నది:- ఇండియా విషయంలో అమెరికా ఇలా ప్రవర్తిస్తున్నది కాని, చైనా, రష్యాదేశాల విషయంలో ఎలాంటి షరతులు లేకండానే గోధుమలు సరఫరా చేసున్నది:- మనం లొంగుతామేమోనని అమెరికా కొంత కదిపి చూసినది:- మొత్తంమీద చర్చల అనంతరం ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు సముచితమైన ఒప్పందానికి రావడం సంతోషం:- ఇంతా జాప్యం జరకండా గోధుమలు ఎగుమతిచేసి తనవంతు కర్తవ్యాన్ని అమెరికా నిర్వర్తించాలి:-

రిందాదేవికి స్వర్ణోత్సవ సత్కారం

హైదరాబాద్, జనవరి 8

మాతృశ్రీ రిందాదేవి స్వర్ణోత్సవ సంచిక వారు రిందాదేవిని ఈ నెల 6వ తేదీన సరోజినిదేవీ హాల్లో సత్కరించారు దేవాదాయశాఖ మంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజు సభకు అధ్యక్షత వహించారు పశు సంవర్ధక శాఖ మంత్రి శ్రీ వెంకటరామారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. కార్మికమంత్రి శ్రీ టి అంజయ్య కూడా సభకు హాజరైనారు.

శ్రీయుతులు దివాకర్ల వేంకటావధాని, వారణాసి రామ్మూర్తి రేణు. శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, మురంగంటి రంగారావుగార్లు, వేమూరి రాధాకృష్ణమూర్తి, టి. వి. రాఘవులు. పామర్తి సూర్యయ్య, బి కృష్ణంరాజు, శ్రీమతి వి రతన్ ప్రసాద్ ప్రసంగించారు

శ్రీ కె రగురామయ్య శ్రీమతి రామలక్ష్మి రంగారావు భజనలు పాడారు.

సంగకన్వీనరు శ్రీ బి రామకృష్ణ ధన్యవాదాలర్పించారు.

సిద్ధిపేటలో లెవీ దినోత్సవం

సిద్దిపేట, జనవరి 8

సిద్దిపేటలో లెవీదినోత్సవాన్ని రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నర్సారెడ్డి ప్రారంభించారు. సభకు స్థానిక శాసనసభ్యులు శ్రీ ఎ. మదన్‌మోహన్ అధ్యక్షత వహించారు.

శాసనసభ్యుల అభ్యర్థనకు సమాధానమిస్తూ మంత్రి నరసారెడ్డి మాపేరు నీటివనరుల వినియోగాన్ని తర్చించటానికి త్వరలోనే జిల్లా శాసనసభ్యుల సమావేశం ఏర్పాటు చేయగలనని అన్నారు. ఆహార కార్పొరేషను వ్యవహారాలను పరిశీలించగలనని హామీ ఇచ్చారు.

లెవీ సామర్థ్యాన్ని గురించి శాసన సభ్యుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి సమితి అధ్యక్షులు శ్రీ వెంకట గోపాలరెడ్డి మాట్లాడారు మెదకు జిల్లా కలెక్టరు శ్రీ మహమూద్ అలి పర్యవేక్షణలో లెవీ దినోత్సవం విజయవంతమైనది. మూడు వేల శ్వేటాళ్ళ ధాన్యము వేకూరినది.

మంత్రి శ్రీ నర్సారెడ్డి తొలుత ఇమ్మంపల్లి, తడుకపల్లి సహకార వ్యవసాయ క్షేత్రం సందర్శన పరిశీలించి వచ్చారు. పట్టా పత్రాలను రైతులకు మంత్రి పంచిపెట్టారు

తొలుత శ్రీ కూర అంతయ్య స్వాగతం పలికారు శ్రీ ఉప్పల శేఖరం కృతజ్ఞతలర్పించారు.

సీతాఫల్ మండిలో 15 వరకు లక్ష అర్చన ఆత్మపూజ

హైదరాబాద్, జనవరి 8

తిరుమలలోని భారత ఆధ్యాత్మిక పునరుత్థాన సంస్థ అర్గనైజర్ స్వామి పద్మానందయోగి గత నాలుగు వెలుగా హైదరాబాద్‌లో ఉన్నారు. పద్మా రావు నగర్ స్కందగిరిలోని ఏకాంబరేశ్వరా కామాక్షమ్మ దేవాలయాన్ని లక్షసార్లు, కాచిగూడాలోని హనుమాన్ దేవాలయాన్ని లక్షసార్లు ప్రదక్షిణలేశారు స్కాందగిరి దేవాలయంలో వేయిమంది బీదలకు అన్నదానం చేయించారు వేలాది భక్తులు స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు.

సీతాఫల్‌మండిలో కొన్ని రోజులుండి లక్ష అర్చన ఆత్మ పూజ జరపడానికి స్వామి పద్మానందయోగి అంగీకరించారు సీతాఫల్ మండి రైల్వేగేటుప్రక్కలఆర్ శేషరావు గారింట ఈ నెల 15 వరకు ఈ పూజలు జరుగుతున్నాయి. సాయంత్రం 6 నుండి 8 గంటలవరకు స్వామివారి దర్శనాన్ని ఆశీర్వాదాలను పొందవచ్చు.

మాతృశ్రీ రిందాదేవి స్వర్ణోత్సవాల సందర్భంలో తీసినచిత్రం దేవాదాయ శాఖ మంత్రి శ్రీ పాగి సూర్యనారాయణ రాజు పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వెంకటరామారెడ్డి కూడా చిత్రంలో ఉన్నారు

యూనిట్ ట్రస్టులో రెండు వేలు పెట్టుబడి పెడితే 5 వేలపై పన్ను మినహాయింపు

న్యూఢిల్లీ, జనవరి 8 (పి టి ఐ)

యూనిట్ ట్రస్ట్ పెట్టుబడులలో మధ్యతరగతివారు పెట్టుబడి పెట్టేటు పోత్సహించే నిమిత్తం ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని మరి రెండు వేలకు హెచ్చిస్తూ ప్రభుత్వం నిన్న ఉత్తర్వు జేసింది

దీనికిసంబంధించి శాసనాలను సవరిస్తూ రాష్ట్రపతి నిన్న ఆర్డినెన్సు జారీ చేసారు

ఈ సవరణ వల్ల బదువేల రూపాయల వరకూ కల ఆదాయం పై పన్ను మినహాయింపు పొందవచ్చు. అయితే దానిలో రెండు వేలు లేక అంతకు మించిన మొత్తాన్ని పెట్టుబడి పెట్టాలి

ఇదే సమయంలో, సంపద పన్ను మినహాయింపు పరిమితిని కూడా మరి 25 వేలకు పెంచారు దీనివల్ల 25 వేల రూపాయల మేర యూనిట్లలో పెటుబడిపెడితే లక్ష 75 వేల రూపాయలపై సంపద పన్ను మినహాయింపు పొందవచ్చు

నేడు దుకాణాలు మూసివేయాలని నగర స్వర్ణకారులకు పిలుపు

హైదరాబాద్, జనవరి 8

స్వర్ణ నియమ తమకు వ్యతిరేకంగా గత దశాబ్దాలంగా స్వంకారులు దేశవ్యాప్తంగా ఆందోళన సాగిస్తున్నారు. ఆందోళనలో భాగంగా ప్రతి సంవత్సరం జనవరి 9 వ తేదీన దుకాణాలు మూసివేసి సభలు, సమావేశాలు ఊరేగింపులు జరిపి, భారు తమ నిరసనను తెలుపుతున్నారు

ఎప్పటివలెనే ఈ నెల 9 వ తేదీన అంతా రేపు దుకాణాలు మూసివేసి సభలు జరిపి బంగారు కంట్రోల్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు ఆమోదించ వలసిందిగా బార్‌కమాన్ స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. శంకరయ్య నేడొక ప్రకటనలో అంతా నగరాల స్వర్ణకారులకు విజ్ఞప్తి చేసారు

ఆధ్యాత్మికతత్వం భారతీయ సంస్కృతిపై అధ్యాయన శిబిరం

హైదరాబాదు జనవరి 8 (పి.టి.ఐ.)

తూర్పు ఆంబర్ పేటలోని "శివం"లో రేపు ఉదయం 9 గంటలకు ఆధ్యాత్మిక తత్వం భారతీయ సంస్కృతిపై అధ్యయన శిబిరానికి బెంగుళూరు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. కె. గోకాక్ ప్రారంభోత్సవం చేసారు, ఈనెల 16వ ఈ శిబిరం ముగుసుంది. దీనిలో దేశపు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన 50 మంది విద్యార్థులు పాలొంటున్నారు. ప్రతిరోజు సాయంత్రం 5-30 గంటలకు భజన జరుగుతుంది సత్యసాయి ట్రస్టు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నది.

రేపు రిజర్వ్‌బ్యాంకు అధికారుల సామూహిక సెలవు

న్యూఢిల్లీ, జనవరి 8 (పి టి ఐ)

వేతనాలలోకల వ్యత్యాసాలు తొలగించడంలో మేనేజ్ మెంటు జాప్యం చేయడం పట్ల నిరసనగా ఈ నెల 10వ తేదిన రిజర్వ్ బ్యాంకు అధికారులు సామూహికంగా సెలవు పెటుకున్నారు

ప్రధాని నియంత అయినారని జయప్రకాశ్ విమర్శ

కోట, జనవరి 8 (పి టి ఐ)

ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ నియంత అవుతున్నారని ప్రజాస్వామ్యాన్ని సర్వనాశనం చేసున్నారని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిశితంగా విమర్శించారు

సోషలిస్టు ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేసూ మీహార్ ఉద్యమం ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తున్నదని ఆయన అన్నారు. ప్రస్తుత పాలనలో ప్రతికా స్వాతంత్ర్యం, న్యాయస్థానాల స్వాతంత్ర్యం నశించాయన్నారు. గత జనవరి ఎన్నికలలో కాంగ్రెస్‌కు వచ్చిన మొత్తం వోటు 40 శాతమేనని ఆయన అన్నారు.

ఫువాక్ లాంగ్ రాష్ట్రం వియత్నాంగ్ వశం

అమెరికా సహాయానికై సైగాన్ ప్రభుత్వ విజ్ఞప్తి

సైగాన్, జనవరి 8 (యు పి ఐ)

సైగాన్‌కు ఉత్తరాన 104 కిలోమీటర్ల దూరానకల రాష్ట్ర రాజధాని నగరమైన ఫువాక్‌బిన్‌తోసహా ఫువాక్‌లాంగ్ రాష్ట్రం పూర్తిగా జాతీయ విముక్తి సంగటనదళాల వశంకావడంతో, సైగాన్ ప్రభుత్వాధికారులు నేడు ఇతోధిక సహాయానికై అమెరికాకు విజ్ఞప్తి చేసారు

ఆ రాష్ట్రాన్ని కోల్పోయినందుకు మూడు రోజులు శోక దినాలుగా పాటించాలని సైగాన్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది

ఆ రాష్ట్రం నిన్నపూర్తిగా వియత్నాంగ్ దళాల వశమైనది.

ఉత్తర వియత్నామ్‌కూ, వియత్నాంగ్ కమ్యూనిస్ట్ దళాలన్నీ సహాయం చేస్తున్నాయని, అందువల్ల తమకు పదానంగా అమెరికా సహాయం చేయాలని దక్షిణవియత్నామ్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఎన్‌గోక్‌తిన్ విజ్ఞప్తి చేశారు.

వియత్నామ్ యుద్ధరంగం పరిస్థితి సైగాన్‌కుమరింత ప్రతికూలంగా తయారు కావడంతో, ఫిలిప్పైన్స్ సూబిక్ అఖాతంలో ఉన్న అమెరికా నౌకాదళానికి చెందిన "ఎంటర్ ప్రైస్" అనే విమాన వాహకనౌక వియత్నామ్‌కు పయనమైంది.

క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలతో సహా మొత్తం 11 నౌకలు "ఎంటర్ ప్రైస్" దళంలో ఉన్నాయి.

'కోరల్‌సీ' అనే అమెరికన్ విమాన వాహకనౌక ఈవారే యుద్ధ దళాలు ప్రారంభించినదని వియత్నామ్ వార్తాసంస్థ తెలిపింది.

వియత్నామ్ పరిస్థితి పట్ల అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ ఆందోళన చెందుతున్నారనీ, అయితే వియత్నామ్‌లో యుద్ధ దళాలను నిషేధిస్తూ అమెరికా పార్లమెంటు చేసిన శాసనాన్ని ఉల్లంగించే ఉద్దేశ్యం లేదనీ వాషింగ్టన్‌లో వైట్‌హౌస్ ప్రతినిధి తెలిపాడు.

పరిస్థితిని మాతం ఆయన ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని ఆ ప్రతినిధి చెప్పారు.

అమెరికా జోక్యంపై సైనిక అధికారి సూచన

హోనులులు: అగ్నేయాసియాలో జోక్యం చేసుకొనే అవకాశమే లేదని అమెరికా తోసిపుచ్చరాదని పసిఫిక్ ప్రాంతంలోనిఅమెరికా సైనికబలాలఅధికారిఅడ్మిరల్ గేలర్ నిన్న టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆసియా ప్రాంతం "మనకు చాలా ముఖ్యమైనది" అని ఆయన అన్నారు.

ఎట్టి పరిస్థితిలోనూ అమెరికా అక్కడ జోక్యం చేసుకోరాదనే వైఖరి తీసుకోవడం లేదని తాను భావిస్తున్నట్టు ఆయనచెప్పారు

ఉత్తర వియత్నామ్ భారీయెత్తున దాడి జరిపితే అమెరికా ఏమిచేయాలని భావిస్తున్నారని ప్రశ్నించగా, "మిత్రదేశాలమనుగడకు అవసరమైన సహాయం అందజేయాలి" అని ఆయన అన్నారు.

ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది నివసించే ఆసియా ఖండపై ప్రపంచ వ్యవహారాలలో కీలక ప్రాంతం కానున్నదని, రానున్న వందల సంవత్సరాలలో ఆ ప్రాంతం అత్యంత ప్రధానమైనదని ఆయన చెప్పారు.

ప్రజల సమస్యలపై ఉద్యమ నిర్మాణం

సోషలిస్టు నాయకుడు బి. సత్యనారాయణరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 8 (పి.టి.ఐ.)

సోషలిస్టుపార్టీ స్థానికశాఖ, విద్యార్థులను యువకులను, కార్మికులను సమీకరించి కొనే అధిక ధరలు నిరుద్యోగం అవినీతి ఎన్నికల పద్ధతిలో లోపాలకు వ్యతిరేకంగా ఆందోళన సాగిస్తుందని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రీ బి. సత్యనారాయణ రెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

సోషలిస్టుపార్టీ కాలికట్ సమావేశంలో ఆమోదించిన ఒక రాజకీయ తీర్మానాన్ని పునస్కరించుకొని స్థానిక శాఖ ఆందోళన సాగిస్తుందని ఆయన ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

సోషలిస్టుపార్టీ ఆందోళనకు శ్రీ జయప్రకాశ్ ఉద్యమానికి మధ్య వ్యత్యాసమేమీ లేదని ఆయన అన్నారు.

శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని బలపరిచే ప్రతిపక్షపార్టీలను ఆహ్వానించి, రాష్ట్రంలో ఆందోళనను ప్రారంభించడానికి సమన్వయ సంఘాన్ని ఒకదానిని ఏర్పాటుచేయడానికి తన పార్టీ చొరవతీసుకుంటుందని శ్రీ సత్యనారాయణరెడ్డి చెప్పారు.

తెలుగు సంఘటనపై దర్యాప్తునకై అభ్యర్థిన

రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మృతికి దారితీసిన సమస్తిపూర్ బాంబు పేలుడు సంఘటనపై 'విస్తృతంగా న్యాయ విచారణ' జరిపించాలని శ్రీ సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

"నిజమేమిటో బయటపడాలనే అయన అన్నారు.

కేంద్ర నేర పరిశోధన శాఖ దర్యాప్తు జరిపినట్లయితే [illegible] ప్రభావం దానిపై ఉంటుంది కాబట్టి "నిజమేమిటో బయటికి రాదు" అన్న అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ మిశ్రాకు దగ్గర బేహార్‌వారంలో బీహార్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ రెండు కూడా "పూర్తిగా విఫలమైనాయి" కాబట్టి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర హోమ్ మంత్రి, ప్రధానమంత్రి రాజీనామా చేయాలని సోషలిస్టు నాయకుడు కోరారు.

దక్షిణాఫ్రికా నీగ్రోల క్రింద ఉన్నభూమి 13 శాతం మాత్రమే

ఐక్యరాజ్యసమితి, జనవరి 8 (రాయిటర్)

దక్షిణాఫ్రికా జనాభాలో 70 శాతం మందికల నీగ్రోలకు దేశ ఆదాయంలో 20 శాతం మాత్రమే లభిస్తున్నది మొత్తం భూమిలో వారి కింద ఉన్నది 13 శాతం మాత్రమే జనాభాలో ఐదింట ఒక వంతు వరకే ఉన్న శ్వేతజాతీయుల క్రింద 87 శాతం మేర భూమి ఉన్నది దేశ ఆదాయంలో 76 శాతం మేర వారికే లభిస్తున్నదని సామాజికాభివృద్ధి వ్యవహారాలపై కల ఐక్యరాజ్యసమితి కమిషన్ తన నివేదికలో తెలిపింది.

చెల్పూర్ యువజనుల శ్రమదానం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్ జనవరి 9

హుజూరాబాద్ తాలూకా చెల్పూర్ గ్రామ సుభాష్ యువజన సంఘ సభ్యులు శ్రమదానంతో మొన్న గ్రామంలోని అన్ని రోడ్లను మరమ్మతు చేసుకొన్నారు

మురికినీరు నిల్వకుండ అన్ని బోట్ల "తొంకుడు గుంటలను" తవ్వారు

ప్రజోపయోగ కార్యక్రమాలన్నింటిని స్వయంగా సభ్యుల శ్రమదానంతో చేయడానికి వారు నిశ్చయించుకున్నారు

హుజూరాబాద్ సమితి గ్రామాభివృద్ధి అధికారుల సంఘ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్ జనవరి 8

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సమితి గ్రామ అభివృద్ధి అధికారుల సంఘం ఎన్నికలు ఇటీవల జరిగినాయి నూతన సంవత్సరానికి ఈ కింద వారు కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు

అధ్యక్షులు: శ్రీ ఎస్ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు: శ్రీమతి లలితమ్మ, కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. రహమాన్ శ్రీ ఎం. ఎ. గని

సమితి సమాచార శాఖాధికారి శ్రీ హనీఫ్ జరీ రహమాన్ ఎన్నికల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

యశ్‌పాల్ కపూర్ స్వాగత సభ

హైదరాబాద్, జనవరి 8

యువజన నాయకుడు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ యశ్‌పాల్ కపూర్‌కు రాష్ట్రీయ యువపరిషత్తు ప్రధాన దాదుల్ షఫాపద్ద గల మార్‌జాన్ బజారులో జనవరి 10న సాయంకాలం 6 గంటలకు స్వాగతం ఏర్పాటు చేశారు.

